గడప గడపకు సంక్షేమ పథకాలు


అరవేటిపల్లెలో ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి


ప్రజల సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి

పెండ్లిమర్రి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గడప గడపకు చేరాయని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మాచునూరు గ్రామ సచివాలయం పరిధిలోని అరవేటిపల్లె, బారెడ్డిపల్లె, చావలి, బుడ్డాయపల్లె, బుడ్డాయపల్లె దళితవాడ గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయాలేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. కొందరు రైతు భరోసా, పింఛన్, రేషన్‌కార్డులు, గృహాలు రాలేదని అడిగారు. వారికి సంక్షేమ పథకాలు ఎందుకు రాలేదని అధికారులను అడిగి తెలుసుకుని వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అరవేటిపల్లె గ్రామంలో సీసీ రోడ్లు, విద్యుత్ లైన్లు కిందలో ఉన్నాయని, చావలి పల్లెలో ఉపాధి పనులు కల్పించాలని ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకవచ్చారు. ఎమ్మెల్యే సంబంధిత అధికారులు తక్షణం ప్రతిపాదన పంపాలని ఆదేశించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, అగ్రోకార్పొరేషన్ డైరెక్టర్ చావలి శివ, ఎంపీటీసీ నాగమల్లారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సంతోష్‌రెడ్డి, ఆనంద్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా జగనన్న పాలన

ఎర్రగుంట్ల : ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎర్రగుంట్ల మున్సిపల్ పరిధిలోని సుందరయ్య కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మున్సిపల చైర్మన్ ఎం. హర్షవర్ధన్‌రెడ్డితో కలసి ఆయన ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ఎలాంటి సమస్య వచ్చినా తాను తప్పక తీరుస్తానని ప్రజలకు ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం ఆయన కాలనీలో దారితో పాటు కాలువపై బ్రిడ్జి నిర్మాణంకు భూమిపూజ చేశారు. ఈ బ్రిడ్జికి 15వ ఆర్థిక సంఘం నుంచి రూ.33 లక్షలు నిధులు మంజూరు చేయించామన్నారు. మైలవరం కాలువ వెంబడి విశాలమైన సిమెంట్ రోడ్డు వేసి దానికి అనుసంధానంగా కాలనీలోకి వెళ్లే విధంగా కాలువపై బ్రిడ్జి నిర్మాణం ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ఇన్‌చార్జి ఎం.సురేంద్రనాథ్‌రెడ్డి, కమిషనర్ పి.జగన్నాథ్, వైస్ చైర్మన్ చంద్రకళ, కౌన్సిలర్ భాస్కర్, కో ఆప్షన్ సభ్యులు డి. సూర్యనారాయణరెడ్డి, మహమ్మద్‌రఫీ, సీఐ మంజునాథ్‌రెడ్డి, పార్టీ నాయకులు డెవిడ్, కర్ణ, జెక్కు చెన్నకృష్ణారెడ్డి, రాజారెడ్డి, రామలింగారెడ్డి, మున్సిపల్ ఏఈ సురేష్, ఆర్‌ఓ గంగిరెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

'నేడు గడప గడపకు మన ప్రభుత్వం'

వీరపునాయునిపల్లె : మండలంలోని తంగెడుపల్లె, పెండ్లిమర్రి మండలంలోని సోగలపల్లె గ్రామంలో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, యువ నాయకుడు నరేన్ రామాంజుల్‌రెడ్డి పాల్గొంటారని రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డిలు తెలిపారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని వారు కోరారు.

పెండ్లిమర్రి ఎంపీడీఓగా జగన్‌మోహన్‌రెడ్డి



పెండ్లిమర్రి : మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బైరెడ్డి వెంకట జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కర్నూల్ జిల్లా కొతాళం మండలంలో ఏఓగా పని చేస్తూ పదోన్నతిపై పెండ్లిమర్రి ఎంపీడీఓగా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తానన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి


డీడీటీ మందును ఇంటికి కొట్టిస్తున్న సిద్ధయ్య

పులివెందుల రూరల్ : ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధయ్య ప్రజలకు సూచించారు. బుధవారం ఆయన నల్లపురెడ్డిపల్లె పీహెచ్‌సీ పరిధిలోని కానేపల్లె గ్రామంలో దోమల నివారణకు డీడీటీ పిచికారి చేయించి మాట్లాడారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్ధయ్య మాట్లాడుతూ డెంగీ లక్షణాలు ఉన్నట్లయితే ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించుకుని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత మందులు వాడాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని.. ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని.. నీరు నిల్వలు లేకుండా దోమలు వృద్ధి చెందకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు లగేజీ బ్యాగ్‌ల వితరణ


దివ్యాంగులకు లగేజీ బ్యాగ్‌లను అందిస్తున్న కరీముల్లా

పులివెందుల టౌన్ : పట్టణంలోని స్థానిక ముద్దనూరు రోడ్డు సమీపంలో ఉన్న వికలాంగుల నెట్‌వర్క్ కార్యాలయంలో బుధవారం వైఎస్సార్‌సీపీ యువజన విభాగపు నాయకుడు ఆదాం కరీముల్లా దివ్యాంగులకు లగేజీ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా దివ్యాంగులకు, వృద్ధులకు రెండు బస్తాల బియ్యంతోపాటు బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు రఘునాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ యూత్ నాయకులు, వికలాంగుల నెట్‌వర్క్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీకి సిద్ధం


ఆటోలలో తరలిస్తున్న విద్యాకానుక కిట్లు

జమ్మలమడుగు : ఈ విద్యాసంవత్సరం ప్రారంభంలోని విద్యార్థులకు జగనన్న విద్యా కానుక పంపిణీ చేయడం కోసం విద్యాశాఖాధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఇప్పటికే పాఠ్యపుస్తకాలు ఎంఈఓల కార్యాలయానికి చేరుకున్నాయి. వాటిని మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయనున్నారు. ఈ ఏడాది జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో జగనన్న విద్యాకానుక కిట్స్ మొత్తం పాఠశాలలో ఉండే విధంగా ఎంఈఓ క్రిష్టఫర్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. మండల, పట్టణ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు కిట్స్‌ను ప్రత్యేక ఆటోలలో బుధవారం పంపించారు.

దహన సంస్కారాలకు ఆర్థిక సాయం

చెన్నూరు : మండలంలోని కనపర్తి గ్రామానికి చెందిన బుచ్చిగాళ్ల జయాకర్ అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందారు. ఈ సమాచారాన్ని ఎంపీటీసీ రఘురామిరెడ్డి వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకుపోగా ఆయన కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డికి చెందిన పోచిమరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుని కుటుంబ సభ్యులకు బుధవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శాటిలైట్ సిటీలో సమస్యల పరిష్కారానికి కృషి


శాటిలైట్ సిటీలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే, నగర కమిషనర్

చెన్నూరు : మండల పరిధిలోని శాటిలైట్ సిటీలో కమలాపురం ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి, కడప నగర కమిషనర్ సూర్యసాయి ప్రవీణ్‌చంద్ బుధవారం పర్యటించారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఇటీవల శాటిలైట్ సిటీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో నగర పరిధిలో వున్న ఇక్కడి ప్రజల సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని నగర కమిషనర్‌కు ఎమ్మెల్యే తెలిపారు. ఈ మేరకు బుధవారం కమిషనర్‌తో ఆయన కలిసి పర్యటించారు. ముఖ్యంగా కాలనీలో ఏర్పాటు చేయాల్సిన డ్రైనేజీ, రోడ్డు నిర్మాణాలను గురించి స్థానిక ప్రజలతో ఆరా తీసి ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కాలనీలో అంగన్‌వాడీ భవనం నిర్మానానికి అవసరమైన స్థల సేకరణ, కమ్యూనిటీ హాల్ అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు మొదలైన అంశాలను గురించి చర్చించారు. త్వరలో వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక నేతలు, అధికారులు పాల్గొన్నారు.

చుక్కల భూముల పట్టాలు పంపిణీ


రైతులకు పట్టాలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, ఆర్డీఓ

జమ్మలమడుగు : నియోజకవర్గంలో రైతులకు సంబంధించి చుక్కల భూముల పట్టాలను బుధవారం ఆర్డీఓ జి.శ్రీనివాసులు అధ్యక్షతన స్థానిక సాయిశివాని కల్యాణ మండపంలో రైతులకు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఉన్న చుక్కల భూముల సమస్యకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శాశ్వత పరిష్కారం చూపించారన్నారు. నియోజకవర్గంలో 1119 మంది రైతులకు సంబంధించిన 2206 ఎకరాల చుక్కల భూములకు పట్టాలను పంపిణీ చేయనున్నామన్నారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ తాత ముత్తాల ఆస్తులకు సంబంధించిన రికార్డులు సక్రమంగా లేకపోవడం వల్ల అధికారులు రెడ్‌మార్కుల కింద పెట్టారన్నారు. వాటిని సాగుచేసుకుంటున్న వారికి తాము పట్టాలు ఇవ్వలేని పరిస్థితి ఉండేది. అయితే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాహసోపేత నిర్ణయం వల్ల చుక్కల భూములను సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలను ఇస్తున్నారన్నారు. ఇకపై రైతులు చుక్కల భూములపై సర్వహక్కులు కలిగి ఉంటారని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు పోరెడ్డి మహేశ్వరరెడ్డి, ఆరు మండలాలకు చెందిన తహసీల్దార్లు, రెవెన్యూ అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం


రైతులకు సబ్సిడీ విత్తన కాయలను పంపిణీ చేస్తున్న మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి

వేముల : ఖరీఫ్ సాగుకు సకాలంలో రాయితీ విత్తనాలను సరఫరా చేసి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక రైతు భరోసా కేంద్రంలో రైతులకు ప్రభుత్వం అందించిన రాయితీ వేరుశనగ విత్తన కాయలను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. రైతులు సకాలంలో పంటలు సాగు చేసుకునేలా రాయితీపై అన్ని రకాల విత్తనాలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. సకాలంలో వర్షాలు కురిస్తే విత్తనం వేసేందుకు అనుకూలంగా విత్తన కాయలను మంజూరు చేస్తోందన్నారు. మండలానికి 950 క్వింటాళ్ల విత్తన కాయలు మంజూరయ్యాయన్నారు. ఆయా ఆర్‌బీకేలలో సబ్సిడీ విత్తనాల కోసం నమోదు చేసుకున్న రైతులందరికీ 40 శాతం సబ్సిడీతో విత్తన కాయలు అందుతున్నాయన్నారు. రైతులు ఖరీఫ్ సాగుకు ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశ్యంతో వైఎస్సార్ రైతు భరోసా కింద ప్రభుత్వం రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేసిందన్నారు. కార్యక్రమంలో ఏఓ చెన్నారెడ్డి, రైతులు, పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు

పులివెందుల రూరల్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఏపీ ఎన్‌జీఓ సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పులివెందుల ఎన్‌జీఓ సంఘ అధ్యక్షుడు జగన్నాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా తెలిపారు. 12వ పీఆర్సీ గడవకముందే పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. కేబినెట్ సమావేశంలో ఈ విషయాన్ని ఆమోదించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రివర్గానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఎక్కువ సమయం తీసుకోకుండా వెంటనే 12వ పీఆర్సీ అమలు రాష్ట్ర ప్రభుత్వం చేస్తోందన్నారు. ఉద్యోగుల వయోపరిమితిని 60 ఏళ్ల నుంచి 62 ఏళ్లకు పెంచడంపట్ల ముఖ్యమంత్రికి ఉద్యోగులపట్ల, ఉపాధ్యాయులపట్ల ఉన్న అంకిత భావానికి ఆయనను అభినందిస్తున్నామన్నారు. పీఆర్సీ ఆమోదం తెలిపిన ఏపీ ఎన్‌జీఓ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు బండి శ్రీనివాసరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడండి


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి

వేంపల్లె : మండల వ్యాప్తంగా తాగునీటి సమస్యలు తలెత్తకుండా చూడాలని వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు తెలిపారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సభా భవనంలో ఎంపీడీఓ మల్లికార్జునరెడ్డి మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు వివిధ సమస్యలను సభ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా వేంపల్లె పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రజాప్రతినిధులు వినిపించారు. వేంపల్లె నుంచి ప్రొద్దుటూరుకు వెళ్లే బస్సులు పల్లెల్లో పాములూరు, అయ్యవారిపల్లె, నాగూరు, రామిరెడ్డిపల్లె, పాలగిరి మీదుగా ప్రొద్దుటూరుకు వెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలోనే మండలంలోని సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు పనిచేయాలన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని అన్ని ఆర్‌బీకే కేంద్రాలలో రైతులకు రసాయన ఎరువులు, వేరుశనగ విత్తన కాయలు అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఏఈ రామాంజనేయులు మాట్లాడుతూ మండలంలో 2350 పక్కాగృహాలు మంజూరు కాగా ఇప్పటివరకు 750 పక్కాగృహాలు పూర్తయ్యాయని.. మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయన్నారు. జులై నెలాఖరులోగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకుంటే వారికి బిల్లులు త్వరగా పడుతాయన్నారు. అధికారులు మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలుపరిచిన లబ్ధి గురించి చదివి వినిపించారు. కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రెడ్డి, ఏపీఓ చంద్రశేఖరరెడ్డి, ఏపీఎం బాలస్వామి, ఏఓ రాజేంద్రప్రసాద్, పీఆర్ ఇంజనీర్ శ్రీను, ఈఓపీఆర్డీ సునీత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు స్వర్ణలత, నాగరత్న, ఎంపీటీసీలు భారతి, కటిక చంద్రశేఖర్, జయలక్ష్మీదేవి, రామసుబ్బమ్మ, వరాలమ్మ, బాబాషరీఫ్, హబీబుల్లా, కళ్యాణి, సర్పంచ్‌లు చలపతి, మధు ప్రభాకర్‌రెడ్డి, జగన్నాథరెడ్డి, మల్లయ్య, మునేష్, రామగంగిరెడ్డి, గ్రామ సచివాలయ సెక్రటరీలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

పులివెందుల టౌన్ : పట్టణంలోని గ్రంథాలయంలో సమ్మర్ క్యాంపులో భాగంగా బుధవారం విద్యార్థులకు స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు సమాజ సేవ, అవయవదానం, రక్తదానం గురించి విపులంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు కథలు చెప్పడం, చిత్రలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు ఐస్ క్రీమ్స్ పంపిణీ చేశారు.

మాయమాటలు ప్రజలు నమ్మరు

పులివెందుల టౌన్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్లుగా సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారని.. చంద్రబాబు మాయ మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పులివెందులలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఏవైతే వాగ్దానం చేశాడో అదే తరహాలో 10,117మంది కాంట్రాక్టర్ ఉద్యోగులను రెగ్యులైజేషన్ కేబినేట్ ఆమోదం తెలపడం హర్షణీయమన్నారు. 23 ఏళ్లుగా కాంట్రాక్టు ఉద్యోగులు ఎదురుచూస్తున్న కలను నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. పాదయాత్రలో కాంట్రాక్టు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రకారమే ఏపీ క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం హర్షణీయమన్నారు. ఏపీ గ్యారెంటెడ్ బిల్లు 2023 పేరుతో కొత్త విధానాన్ని ఆమోదించడం, 6840 కొత్త ఉద్యోగాలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కేబినేట్ అంగీకారం తెలపడం గొప్ప వరమన్నారు. సీపీఎస్ రద్దు వంటి నిర్ణయాలు తీసుకోవడం ముఖ్యమంత్రికే సాధ్యమవుతుందన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తుంటే టీడీపీ, కాంగ్రెస్, జనసేన నాయకులు విడ్డూరంగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. 14ఏళ్ల ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు తన పాలనలో ఎందుకు సంక్షేమ పథకాలు అందించలేకపోయారని ఆయన సూటిగా ప్రశ్నించారు. బురదజల్లే ప్రయత్నం చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం


సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న దృశ్యం

పులివెందుల టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీపీఎస్ అమలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ, 12వ పీఆర్సీ అమలుకు ఏపీ కేబినేట్‌లో అమోదం తెలిపిన సందర్భంగా సీఎం వైఎస్ జగన్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు చేసుకున్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి మాట నిలబెట్టుకున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమానికి పాటుపడిన సీఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై జెడ్పీ సీఈఓ ఆరా


మాట్లాడుతున్న జెడ్పీ సీఈఓ సుధాకర్‌రెడ్డి

చెన్నూరు : స్థానిక గ్రామపంచాయతీలో జరుగుతున్న అభివృద్ధి పనులపై జిల్లా పరిషత్ సీఈఓ సుధాకర్‌రెడ్డి ఆరా తీశారు. బుధవారం చెన్నూరు ఎంపీడీఓ కార్యాలయానికి వచ్చిన సీఈఓ అధికారులతో సమావేశమై అభివృద్ధి పనులపై ఎంపీడీఓ సురేష్‌బాబును అడిగి తెలుసుకున్నారు. సంసద్ ఆదర్శ గ్రామ యోజన పథకం (ఎస్ఏడీవై) కింద కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి చెన్నూరు గ్రామ పంచాయతీని దత్తత తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ పథకం కింద 56 పనులను రూ.కోటి 78 లక్షలతో పనులుచేసేందుకు ఎంపిక చేశారు. వాటికి సంబంధించిన పనులను 2019–2020లో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారని వాటికి సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి పనులను నిర్ణీత గడువులోగా పూర్తిచేసేందుకు తగిన చర్యలు చేపట్టామని ఎంపీడీఓ సీఈఓకు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ గంగనపల్లె సురేష్‌బాబు, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, కార్యదర్శి శివకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం


ఆడుకుంటున్న విద్యార్థులు

కమలాపురం : క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం కలుగుతుందని గ్రంథాలయాధికారిణి నాగాంజలి తెలిపారు. స్థానిక గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి విజ్ఞాన సదస్సులో భాగంగా బుధవారం విద్యార్థులకు పుస్తక పఠనంపై అవగాహన కల్పించారు. పద కవితలు చదివి వాటి అర్థాలు వివరించారు. అనంతరం కబడ్డీ, చెస్, లైడో, క్యారమ్స్ తదితర క్రీడలు ఆడించారు.

బోదకొట్టం దగ్ధం

జమ్మలమడుగు రూరల్ : మోరగుడి గ్రామంలోని కొత్తమ్మ వీధిలో ఉంటున్న మహేష్‌కుమార్‌కు చెందిన బోదకొట్టం దగ్ధమైంది. దేవత కుటుంబానికి చెందిన మహేష్‌కుమార్ వృత్తిరీత్యా లారీ డ్రైవర్ కాగా భార్య లక్ష్మీదేవి ఇంట్లో రాట్నం ద్వారా నేత నేస్తూ జీవనం సాగిస్తోంది. బుధవారం లక్ష్మీ ప్రక్క వీధిలో ఉన్న బంధువుల ఇంటికి వెళ్లింది. మధ్యాహ్నం 1 గంట సమయంలో ప్రమాదవశాత్తు బోదకొట్టం దగ్ధమైంది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న సుమారు రూ. 90 వేల నగదు, దుస్తులు, టీవీ తదితర వస్తువులు పూర్తిగా కాలిపోయాయి. దాదాపు రూ. 3 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్లు బాధితుడు మహేష్‌కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలిసిన వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. వారు వచ్చి మంటలను అదుపుచేశారు.

గెజిట్‌లో పేర్లు ఉన్నవారికి పరిహారం

కొండాపురం : గండికోట జలాశయం కింద ముంపులోకి గురైన మొదటి విడత 14 గ్రామాల్లో పూర్తి పరిహారం తీసుకోని వారు గెజిట్‌లో పేర్లు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని మండల తహసీల్దార్ శోభనబాబు బుధవారం తెలిపారు. అదనపు పరిహారం కోసం తీసుకుంటున్న దరఖాస్తులతోపాటు గతంలో పరిహారం పొందనివారు పేర్లు గెజిట్‌లో ఉండే నిర్వాసితులు ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంక్ ఖాతా జిరాక్స్‌లు ఇవ్వాలని ఆయన తెలిపారు. అదనపు పరిహారం కోసం 14 గ్రామాల్లో నుంచి చౌటిపల్లె- 284, దత్తాపురం- 429, రేపల్లె-138, నేదరపేట- 22, ముచ్చుమర్రి-141, కె.బొమ్మేపల్లె- 77, బుక్కపట్నం-191, గండ్లూరు-258, ఒబన్నపేట-41, దొరువుపల్లె-11, గంగాపురం-75, సీతాపురం-26 దరఖాస్తులు ఇచ్చారన్నారు



